
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

జిల్లా వార్తలు


5★★★

శనివారం 16 మార్చి 2024

బహుజనులకు అండగా ప్రభుత్వం

బతుకమ్మ చీరలతో నేతన్నలకు ఉపాధి

8





కుష్ఠు నివారణకు ఇంటింటా సర్వే

జిల్లాలో సర్వే చేస్తున్న వైద్య బృందం

- జిల్లాలో 24 వరకు వివరాల సేకరణ
- ఇప్పటి వరకు 1.55 లక్షల మందికి పూర్తి
- ఐదుగురికి నిర్ధారణ
- జిల్లాలో చికిత్స పొందుతున్నవారు 24 మంది

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

కుష్ఠు వ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. 2027 వరకు కుష్ఠు వ్యాధి కేసులను జీరోకు తగ్గించాలని ఏటా ఇంటింటి సర్వే చేస్తోంది. ముందస్తుగానే లక్షణాలు గుర్తించి వైద్య సేవలు అందిస్తోంది. కుష్ఠు వ్యాధి ప్రాణాంతకమైనది కాకపోయిన నిర్లక్ష్యం చేస్తే శాశ్వత వైకల్యానికి గురవుతారు. ఆ పరిస్థితులు రాకుండా జాతీయ ఆరోగ్య మిషన్ ప్రత్యేక సర్వేను ఏటా చేపడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొవిడ్ సమయంలో 2020లో సర్వే నామమాత్రంగా సాగింది. 2021లో సర్వే చేపట్టలేదు. ఈ క్రమంలో కుష్ఠు వ్యాధి లక్షణాలు ఎక్కువ మందిలో కనిపిస్తున్నాయని భావించి సర్వేను 2022లో డిసెంబరులో 6 నుంచి 22 వరకు సర్వే చేపట్టారు. 2023లో ఆగస్టు 16 నుంచి 31 వరకు ఇంటింటా లెప్రసీ సర్వే నిర్వహించారు. సర్వేలో లక్షణాలు కనిపించిన వారికి పరీక్షలు జరిపి మందులు ఇచ్చారు. ఎనిమిది మందిని గుర్తించారు. ఇదే క్రమంలో ఈ సంవత్సరం ఈ నెల 11న సర్వే ప్రారంభించారు. సర్వే ఈ నెల 24 వరకు కొనసాగనుంది. కుష్ఠు వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యానికి దారి తీస్తుంది. ముందుగానే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టడం సులువు అవుతుందని భావిస్తున్నారు. వ్యాధిని అరికట్టడం చాలా సులువుగా మారినా ప్రజల్లో, కుటుంబ సభ్యుల్లో వారి పట్ల చిన్నచూపు కనిపిస్తోంది.

● జిల్లాలో 484 సర్వే బృందాలు

జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు, రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 5 లక్షల 52 వేల జనాభా ఉంది. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 4.35 లక్షల జనాభా ఉంది. వీటి ఆధారంగా 14 రోజులపాటు 484 బృందాలుగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పరీక్షలు చేస్తున్నారు. జిల్లాలోని 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 అర్బన్ హెల్త్ సెంటర్‌లు, నాలుగు 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సిరిసిల్ల జిల్లా ఆసుపత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, 89 ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ఆశావర్కర్ల బృందాలు సర్వే చేస్తున్నాయి. ఒక్కో బృందానికి ఆరోగ్య కేంద్రాల పరిధిలో నోడల్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పర్యవేక్షించారు.దీంతోపాటు కుష్ఠు వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి కరపత్రాలు, బ్యానర్ల ద్వారా ప్రచారం చేశారు.

● జిల్లాలో 490 మంది అనుమానితుల గుర్తింపు

జిల్లాలో జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వ్యాధి గ్రస్థులను గుర్తించే దిశగా కొనసాగుతున్న ఇంటింటి సర్వేలో ఇప్పటి వరకు లక్షా 55 వేల 870 మందికి పరీక్షలు చేశారు. ఇందులో 490 మందిని అనుమానితులుగా గుర్తించారు. వీరిలో ఐదుగురికి బహుళ ఔషధ చికిత్సను అందిస్తున్నారు. మిగతా అనుమానిత వ్యక్తులకు త్వరలో పూర్తిస్థాయిలో పరీక్షలు చేయనున్నారు. జిల్లాలో ప్రస్తుతం 24 మంది చికిత్స పొందుతున్నారు. కుష్ఠు వ్యాధిని గుర్తించిన వారికి అవసరమైన మందులు ఇచ్చారు. శాశ్వత అంగవైకల్యానికి గురికాకుండా అవసరమైన వారికి హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స చేయిస్తున్నారు. శస్త్ర చికిత్స అనంతరం వారికి పౌష్టికాహారం, ఇతర అవసరాలకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ప్రభుత్వ పరంగా పించన్లతోపాటు ఎంసీఆర్, మందుల కిట్లు అందిస్తు న్నారు. జిల్లా ఇన్‌చార్జి వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత, ఆధ్వ ర్యంలో సర్వే కొనసాగుతోంది. డిప్యూటీ పారామెడికల్ అధికారి చేపూరి శ్రీనివాస్, కూనసురేష్, రేపూరి కాశీనాథం, రెబెల్లి శ్రీనివాసస్వామి పర్యవేక్షిస్తున్నారు.

సకాలంలో గుర్తిస్తే తగ్గించుకోవచ్చు

– డాక్టర్ రజిత, జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి



కుష్ఠు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి. సకాలంలో గుర్తిస్తే మందులతో సులువుగా తగ్గించుకోవచ్చు. వ్యాధి లక్షణాలను గుర్తించి వారికి మందులు అందించడానికి ఈ నెల 24 వరకు సర్వే కొనసాగుతుంది. సర్వే బృందాలు ఇంటింటికి వెళ్లి లక్షణాలను గుర్తిస్తున్నారు. చికిత్సతోపాటు మందులు కూడా అందిస్తున్నాం. చర్మంపై తెల్లని, ఎర్రని రాగి వర్ణంలో స్పర్శ లేకుండా మొద్దుబారిన మచ్చలు ఉన్నా , ముఖంపై నూనె పోసినట్లు, చెవులపై బొడిపెలు కలిగి ఉండడం, ముక్కు నొక్కబడి ఉండడం, నరాల్లో నొప్పి తిమ్మిర్లు వంటివి ఉంటే వైద్య బృందాలను సంప్రదించాలి. వ్యాధిని ప్రారంభదశలోనే గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నిరోధించవచ్చు.

లెప్రసీ లక్షణాలు

- కుష్ఠు వ్యాధి మైక్రో బాక్టీరియమ్ లేప్రేతో వస్తుంది. ఒకరి నుంచి ఒకరికి అంటుకోదు.
- వ్యాధిక్రిములు శరీరంలోకి ప్రవేశించిన తరువాత రెండు నుంచి ఏడు రోజుల్లో లక్షణాలు బయటపడుతాయి. ఈ వ్యాధితో చర్మం, మ్యూకస్ మెంబ్రేన్ నరాలు రోగానికి గురవుతాయి. రోగ నిరోధకశక్తిని బట్టి లక్షణాలు మారుతుంటాయి. రోగి సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఉండడంతో దుమ్ము దూళీ, ఊపిరిద్వారా లోపలికి చేరుకొని రోగనిరోధకశక్తి తగ్గుతుంది. జబ్బును చాలా ముందుగా తేలికగానే తెలుసుకోవచ్చు. రంగు తగ్గిన మచ్చలు, చుట్టూ ఉన్న చర్మంతో పోలిస్తే మచ్చలు పాలిపోయినట్లు ఉంటాయి. మచ్చలు గుండ్రటి అకారంలో ఉండి వేడి, నొప్పి, స్పర్శ తెలియకపోవడం ప్రధానంగా స్పర్శ జ్ఞానం కనిపించదు. చర్మం మీద మచ్చల ప్రాంతానికి వచ్చే నాడులు వాపు తేలడం, మోకాలి వెలుపల పక్కన, మోచేయి లోతట్టున, మెడలోనూ లావెక్కిన నాడులు కనిపిస్తాయి. నొప్పి, దురద, పుండ్లు వచ్చి మానకపోవడం, ముఖం మీద చర్మం మందంగా తేలి ఉండడం, కనుబొమ్మలు వెంట్రుకలు రాలిపోవడం, పాదాలు, చేతులు శక్తి హీనమై వంకరలు తిరుగుతుంటాయి. తెల్లమచ్చలు ఉన్నచోట స్కిన్ క్లిప్ పరీక్ష చేసి క్రిములను గుర్తించి వైద్యాన్ని అందిస్తారు. కుష్ఠు లక్షణాలు ఉన్నావారు కంటి విషయంలోనూ, అవయవాలపై జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా సురక్షితమైన మందులను అందిస్తున్నారు.

కీటక జనిత వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి



కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేష్

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 15 : జిల్లాలోని అన్నిగ్రామాల్లో కీటక జనిత వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని, ప్రజలను చైతన్యవంతులను చేయాలని వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్ కోరారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధుల నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందితోపాటు ఆరోగ్యపర్యవేక్షకులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కీటక జనితవ్యాధుల్లో ఎక్కువగా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా, జపానీస్ ఇన్ సఫిలిటిస్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాములు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగయ్య, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, డాక్టర్ నయిమ్, లింగం, మోహన్, భూమయ్య, సోనీమనీ, బాలయ్య పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో కుంకుమ పూజలు

రుద్రంగి, మార్చి 15: రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న గుట్టపైన నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజలు చేశారు. శనివారం అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు 18 మెట్ల పూజను గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

షీటీంపై విద్యార్థినులకు అవగాహన

ఎల్లారెడ్డిపేట, మార్చి 15: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు షీ టీంపై శుక్రవారం అవగాహన కల్పించారు. షీ టీం ఏఎస్ఐ ప్రమీల మాట్లాడుతూ విద్యార్థినులు సమస్యలను ధైర్యంగా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. యువతులు, విద్యార్థినులు, మహిళల రక్షణ కోసం షీ టీం పని చేస్తోందన్నారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, షీ టీం కానిస్టేబుళ్లు ప్రియాంక, రమాదేవి, శ్రీధర్ పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

ఎల్లారెడ్డిపేట, మార్చి 15: ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో రైతు నర్సింహరెడ్డి సాగు చేసిన మొక్కజొన్న పంటను కరీంనగర్ జిల్లా వ్యవసాయ సలహా, సాంకేతిక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ మధన్‌మోహన్‌రెడ్డి, శాస్త్రవేత్త రాజేంద్రప్రసాద్, పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు శుక్రవారం పరిశీలించారు. పంట సాగు, దిగుబడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డిపేట, మార్చి 15: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలో (బాలురు) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ వీర ప్రభాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2024-2025 విద్యా సంవత్సరానికి సీబీఎస్‌సీ విధానంలో కోర్సులు అందిస్తున్నామని పేర్కొన్నారు. బీఎస్సీ (ఎంపీసీఎస్, బీజెడ్‌సీ), బీకామ్(సీఏ)లో కోర్సులకు ఆసక్తి ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రూ.200 రుసుం చెల్లించి టీఎస్‌డీసీసీఈటీ.ఈజీజీ.జీఓవీ.ఐఎన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. 12 ఏప్రిల్ 2024 గడువు ఉందని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న ఉంటుందనిపేర్కొన్నారు.

క్రీడాకారులకు సమాజంలో ఉన్నత స్థానం

ఇల్లంతకుంట, మార్చి 15: క్రీడాకారులకు సమాజంలో ఉన్నతస్థానం లభిస్తుందని జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని జంగమరెడ్డిపల్లెలో మాజీ సర్పంచ్ తూముకుంట శ్రీలతనరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాకారులకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. యువకులు సమయాన్ని వృథా చేయకుండా ఆటలపై దృష్టి నిలుపాలన్నారు. మాజీ సర్పంచ్ శ్రీలతనరేందర్‌రెడ్డి, గంగాధర కిష్టయ్య, నాయకులు గూడ నరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పండుగు రమేష్, ఒల్లాల రాజు, మల్లమారి అనీల్, పారిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరవేని మహేష్, కార్తీక్, స్వామి, చంటి, నాగయ్య, సాయి పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

వేములవాడ టౌన్, మార్చి 15: వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కాన్ఫడరేషన్ ఆఫ్ ఆల్ తెలంగాణ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ ఈసీ మెంబర్ ఝాన్సీ శుక్ల అన్నారు. వేములవాడ మండలం అగ్రహారం పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నష్ట పరిహారం కోసం జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రిన్సిపాల్‌లు డాక్టర్ రాజగోపాల్, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, వినియోగదారుల సంఘం అధ్యక్షుడు శాంతి ప్రకాశ్ శుక్ల తదితరులు ఉన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 15: ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ-పెద్దిరాజు కల్యాణోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 16న పుట్టకు ధ్వనిపోయడం, పెద్దమ్మ బోనాలు, ఈ నెల 17న పెద్దమ్మ-పెద్దిరాజుల కల్యాణాన్ని నిర్వహించనున్నామని సంఘం సభ్యులు తెలిపారు.

ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి కేంద్రం ప్రారంభం



కంటి పరీక్షలు చేయించుకుంటున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, మార్చి 15 : ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కంటి పరీక్షల కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసి కేంద్రాన్ని శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు అందించడం ఎంతగానో ఉపయయోగ పడుతుందని అన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఇల్లంతకుంట, మార్చి 15: అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పెద్దలింగాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించి 40మంది లబ్ధిదారులకు శుక్రవారం ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో కాలయాపన చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద ఉండే వారికి అన్నిరకాలైన సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. సంక్షేమ పథకాల అమలు చూసి ప్రతిపక్షాలకు మాటలు రావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే నిరుపేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే పార్టీ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేను సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ కరివెద స్వప్నకర్ణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్, కిసాన్ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్‌రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కార్మికులకు తక్షణ సాయం అందించాలి



సిరిసిల్లలో నిరాహార దీక్షను విరమిస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్, మార్చి 15: ఉపాధి కోల్పోయిన మరమగ్గాల కార్మికులకు తక్షణ సహాయం కింద రూ.10వేలు అందించాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, మిట్టపల్లి రాజమల్లు డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద మరమగ్గాలతోపాటు అనుబంధ రంగాల కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పించాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులతో 24 గంటల నిరాహార దీక్షను గురువారం చేపట్టింది. శుక్రవారం సీఐటీయూ నాయకులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నివారించాలని, మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో మూడు నెలలుగా వస్త్ర పరిశ్రమలు సంక్షోభంలో కూరుకుపోయాయని, సరైన ఉపాధి లేక నేతన్నలు పస్తులు ఉంటున్నారని అన్నారు. కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ సమస్యలకు మీరంటే మీరే కారణమని తిట్టుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వస్త్ర పరిశ్రమల సమస్యలను పరిష్కారించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార న్నారు. స్థానికంగా సిరిసిల్లలో నేతన్న ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కేటీఆర్ ఇంత పెద్ద సమస్య ఉన్న కనీసం మాట్లాడడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే సిరిసిల్లలో నేతన్నల ఆకలిచావులు, ఆత్మహత్యలు పునారావృతమయ్యే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి స్పందించి కార్మికులకు తక్షణ సహాయం కింద రూ.10వేల చొప్పన అందించాలని, బతుకమ్మ చీరలతోపాటు ప్రభుత్వ ఆర్డర్‌లను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మోర అజయ్, అన్నల్‌దాస్ గణేష్, నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, కుమ్మరికుంటకిషన్, అడెపు సంపత్, గుండు రమేష్, మోర తిరుపతి, కంది మల్లేశం, రామచంద్రం, రాము పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి



వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ గౌతమి

చందుర్తి, మార్చి 15: వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డలో చేపట్టిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులను శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో వీర బుచ్చయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నరేష్ ఉన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట మండలం నాగారంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి శుక్రవారం పర్యటించారు. తాగునీటి సౌకర్యంపై అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ నిర్మాణం, ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీ ఉంటే వెంటనే సరి చేయాలని సూచించారు. డీపీవో వీర బుచ్చయ్య, ఎంపీవో మీర్జా, పంచాయతీ కార్యదర్శి, అప్సాన, వాటర్ కమిటీ చైర్మన్ దుంపేట నాగరాజు, సభ్యుడు ప్రకాష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 15: ఎల్లారెడ్డిపేట మండలం గుండారంలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం భూమి పూజ చేశారు. గ్రామంలో పైప్ లైన్, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య పేర్కొన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాబు, నాయకులు లక్ష్మారెడ్డి, రాజేందర్, రాజేశం, శ్రీనివాస్, మల్లయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి : తంగళ్లపల్లి మండలం నర్సింహులపల్లెలో సీసీ రోడ్డు నిర్మాణానికి జడ్పీటీసీ పూర్మాణి మంజుల లింగారెడ్డి గురువారం భూమిపూజ చేశారు. బోరు మోటార్‌ను ప్రారంభించారు. ప్యాక్స్ వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు జనార్దన్‌రెడ్డి, గుగ్గిళ్ల శ్రీకాంత్, పర్శరాములు, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

గ్యారంటీలపై చేతులెత్తేసిన ప్రభుత్వం

– బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్



ఇల్లంతకుంటలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

ఇల్లంతకుంట, మార్చి 15: వంద రోజుల గడువు ముగిసినా గ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఇల్లంతకుంట మండలంలోని రేపాక, సోమారంపేట, ఇల్లంతకుంట, వంతడుపుల, కందికట్కూర్ గ్రామాలలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తీర్చనందున రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. పెద్దలింగాపూర్ చెరువు నిండుతుంది కానీ నీరు ఎటుపోతుందో తెలియడం లేదన్నారు. పంటలు ఎండిపోతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. పంటకు మద్దతు ధర మోదీ ప్రధాని అయ్యాక పెరిందని, సబ్సిడీపై యూరియా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మోదీ ప్రధానమంత్రి కాకపోతే రైతుల పరిస్థితి అధ్వానంగా మారుతుందన్నారు. రేషన్, వ్యాక్సిన్ ఇచ్చిన ప్రభుత్వానికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. రేషన్ కార్డులు ఇవ్వకుండానే ప్రతీ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే రేషన్‌కార్డు ఉండాలనే నిబంధన పెట్టడాన్ని చూస్తుంటే ప్రజల సంక్షేమంపై వీరికి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతోందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రధానమంత్రి మోదీ నిధులు కేటాయించారని, నేడు రాష్ట్రానికి రోడ్ల నిర్మాణం కోసం రూ.850కోట్లు విడుదల చేసిందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇస్తే గత ప్రభుత్వం నిధులను దారి మళ్లించిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి కేసీఆర్ లక్షకోట్లు దోచుకున్నారని ఆరోపించారు. శ్రీరాముడి గుడి కడతారని ఎప్పుడైన అనుకున్నారా? గుడి నిర్మాణం పూర్తిచేసి తరతరాలు చెప్పుకునేలా చేసిన ఘనత మోదీకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రధానమంత్రి అభ్యర్థి కూడా లేరన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు భూమిపూజలు, కుల సంఘాల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ ప్రభారీ బొమ్మ జయశ్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మేరుగు హన్మంతగౌడు, మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తిప్పారపు శ్రావణ్, పున్ని సంపత్, సూదుల కిషన్, గుంటి మహేష్, భూమల్ల అనీల్, చిమ్మనగొట్టు శ్రీనివాస్, వజ్జపెల్లి శ్రీకాంత్, చెప్యాల గంగాధర్, మామిడి హరీష్, చింతలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కట్కూరి తిరుపతి, బత్తిని స్వామి, దేశెట్టి శ్రీనివాస్, మ్యాకల మల్లేశం పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

BUILDING FOR SALE

★ UPAGNA HOMES Ramakrishna Colony Karimnagar Gated community 33" Road W/F 173 SY 1200sft P/A Cell : 99665 74878 / 93969 58058

AJK-185635

లోన్స్ ఇప్పించబడును.

★ వ్యాపార ఋణాలు (MSME) గృహ ఋణాలు, గృహ తనఖ ఋణాలు (NRI) (Commercial) నేషనల్ బ్యాంకుల ద్వారా మరియు ప్రైవేట్ బ్యాంకుల ద్వారా అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సెల్ : 73823 33356, 97043 40702

AJK-185638

డి.టి.పి. ఆపరేటర్ కావలెను

★ కరీంనగర్‌లోని ఆఫీస్ నందు పనిచేయుటకు తెలుగు డి.టి.పి ఆపరేటర్ కావలెను. సంప్రదించండి. సెల్ : 80745 74860

AJK-185671

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640

జగిత్యాల :- సెల్: 99854 11262

మెట్‌పల్లి :- సెల్: 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

ఓటింగ్ శాతం పెరిగేలా కృషిచేయండి

- డీఆర్‌వో పవన్‌కుమార్

కరీంనగర్ టౌన్, మార్చి 15: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేలా అధికారులు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో) పవన్‌కుమార్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి స్వీప్ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఆర్‌వో మాట్లాడుతూ ఓటర్లందరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కాలేజీల్లో విద్యార్థులకు, స్వశక్తి మహిళా సంఘాల్లోని మహిళలను చైతన్యవంతులను చేయాలని పేర్కొన్నారు. రెండు చోట్ల ఓటు హక్కు ఉంటే ఒక చోట తొలగించాలని, వయస్సుపై బడిన వారు కొత్తగా ఓటు నమోదుకు వస్తే పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఓటర్ల మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు వివిధ అంశాలపై అధికారులు చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఓటింగ్ జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో డీపీవో రవీందర్, మెప్మా పీడీ రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఈవో జనార్ధన్‌రావు, జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, ఎన్‌వైకె కో ఆర్డినేటర్ వెంకట రాంబాబు, తహసీల్దార్లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

లలితాంబికా విగ్రహాల ఊరేగింపు



విగ్రహాల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

రాయికల్, మార్చి 15: రాయికల్ పట్టణ కేంద్రంలోని లలితాంబిక దేవాలయంలో 16 రోజుల పండుగలో భాగంగా లలితాంబికా ఉత్సవ విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా, మంగళ వాయిద్యాల మధ్య ఊరేగించారు. అనంతరం దేవాలయంలో మాతలచే బోనాలు, మంగళహారతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గురూజీ, ఆలయ కమిటీ అధ్యక్షుడు తమ్మినేని గంగాధర్, సభ్యులు సురతాని భాగ్యలక్ష్మి, తోకల రాజేందర్, సుభాష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

వెల్గటూర్, మార్చి 15: వేసవి కాలంలో వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం చెగ్యాం, శాఖాపూర్, మారేడు పల్లి గ్రామాలలో ఉపాధాహామి కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లు అందజేశారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో జగన్నాథం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఏ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంగీత ఏ/సి - ఆర్.సి.పురం | శ్రీలక్ష్మి(ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
ఈశ్వర్ ఏ/సి - అత్తాపూర్ | శివశక్తి ఏ/సి - కాప్రా
రాజధాని డీలక్స్ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | ఏషియన్ శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సినిమాస్ - చందానగర్
పివిఆర్ నెక్సస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్‌ఆర్ సోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్టైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ఇ.సి.ఐ.ఎల్ - మల్కాజిగిరి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | షా షామెన్షా - చింతల్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | సాయిరంగ 70 ఏ/సి - మియాపూర్
భ్రమరాంబ ఏ/సి - కూకట్‌పల్లి | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
శ్రీరాములు ఏ/సి - మూసాపేట్ | BR హైటెక్ - మాదాపూర్
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సూపర్ 70 ఏ/సి - బాలాపూర్
సుష్మ 70 ఏ/సి - వనస్థలిపురం | శ్రీ ప్రేమ 70 ఏ/సి - తుక్కుగూడ
భుజంగ/రంగ 70 - జీడిమెట్ల | స్వప్న 70 ఏ/సి - కాటేదాన్
గోకుల్ 70 ఏ/సి - ఎర్రగడ్డ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
శ్రీదేవి 70 ఏ/సి - చిలకలగూడ | గణేష్ 70 ఏ/సి - శంషాబాద్
శ్రీ కృష్ణ 70 ఏ/సి - ఉప్పల్ | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
సర్దార్ 70 ఏ/సి - అల్వాల్ | ముకుంద్ 70 - మేడ్చల్
వైజయంతి 70 ఏ/సి - నాచారం | మరియు మీ అభిమాన థియేటర్లలో

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం
HISTORY IS BEING REWRITTEN
నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | అర్జున్ 70 ఎంఎం ఏ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

BHUVANESHWARI PICTURES

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఏ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

నేడే చూడండి
SAI RAM SHANKAR'S
BEST MUSICAL COMEDY AND FAMILY ENTERTAINER



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఏ/సి - కొత్తపేట 11.15,2.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
గలేరియా - పంజాగుట్ట 11.00am
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
ఎస్‌ఆర్ సోమ - మల్లాపూర్ 1.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.25am
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50am
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm
సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.30am
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50am
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.45pm

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాక్కూరి - ఇసిఐఎల్ 11.00AM

SUPER HIT నేడే చూడండి





లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30AM | ఆర్తి 70ఎంఎం ఏ/సి - సంఘీనగర్
తాక్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM | 11.00,2.00,6.00,9.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
ఎస్‌ఆర్ సోమ - మల్లాపూర్ 4.50pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 6.00,9.00

NAVODAYA PICTURES 9505093322, 9848028739

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూ సర్వే

● ఆందోళనలో రైతులు ● భూములకు మార్కెట్ ధర చెల్లించాలని డిమాండ్


కొత్తపల్లి శివారు భూముల్లో సర్వే చేస్తున్న అధికారులు


రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

వెల్గటూర్, మార్చి 15: గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి, కొత్తపల్లి శివారులో నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి రెవెన్యూ అధికారులు భూ సర్వే చేపట్టారు. ఆర్మూర్ నుంచి జగిత్యాల మీదుగా మంచిర్యాల వరకు 131.8 కిలోమీటర్లు ఎన్ హెచ్ 63ని గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేగా రూపొందించడానికి రూ.3,850 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. జగిత్యాల జిల్లాలో మెట్‌పెల్లి నుండి ప్రారంభమై రాయపట్నం వద్ద ముగియనున్నది. సుమారు 36 కిలోమీటర్లు మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం జరుగనున్నట్లు అధికారులు తెలిపారు.

వెల్గటూర్ మండలంలో 1.92 కిలో మీటర్లు రోడ్డు నిర్మాణం జరుగనుంది. ఈ మేరకు జిల్లాలో కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణానికి రెవెన్యూ అధికారులు భూ సర్వే ప్రారంభించారు. వెల్గటూర్ మండలంలో నేషనల్ సర్వే అథారిటీతో కలిసి ఆర్‌ఐ రాజేశ్వరి, రికార్డు అసిస్టెంట్ సంతోష్, సర్వేయర్ మహేష్‌లు సర్వే నిర్వహిస్తున్నారు. ఎక్కువ శాతం భూములు వరం గల్-రాయపట్నం రాష్ట్ర రహదారిని ఆనుకొని ఉండడం వలన భూములకు అధిక ధర వస్తుందని రైతులు ఆనందించేవారు. కానీ ఉరుము లేని పిడుగు లా రెవెన్యూ అధికారులు వచ్చి తమ భూముల్లో సర్వే పనులు చేపడు తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నేషనల్ హైవే నిర్మాణంలో తమ విలువైన భూములు పోతున్నా యని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదట ఆర్మూర్ నుంచి జగిత్యాల మీదుగా మంచిర్యాల వరకు రోడ్డును నిర్మించడానికి నిర్ణయించిన రూట్‌లో కాకుండా రూట్ మార్చి తమ పొలాల మీదుగా రోడ్డు వేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తమ భూములకు బహిరంగ మార్కెట్‌లో ఉన్న విలువ ప్రకారం ధర చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. భూములు కోల్పోతున్న రైతుల కుటుంబాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

● గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు విస్తరణ పనులు

నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే విస్తరణ పనులు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ప్రారంభమై పడిగల, అంక్సాపూర్, కమ్మరిపల్లి, మెట్‌పల్లి, చెల్గల్ మీదుగా జగిత్యాల, జగిత్యాల రూరల్ మండలం పొలాస, బుగ్గారం మండలం యశ్వంత్‌రావుపేట, బుగ్గారం, మద్దునూర్ గండి మీదుగా ధర్మపురి మండలం రాయపట్నం మీదుగా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి, శివారు లోని గోదావరి నదిని దాటుతుంది.

గోదావరి అవతలి వైపు నుంచి మోదెల, లక్షెట్టిపేట, తిమ్మాపూర్, ఇటిక్యాల్, పోతెపల్లి, గెల్లకోట, మిట్టపల్లి, హాజీపూర్, నర్సింగాపూర్, గుడిపేట, ముల్కాల మీదుగా మంచిర్యాల వరకు రోడ్డు నిర్మాణ పనులు సాగనున్నాయి.

రైతులు కోల్పోతున్న భూములు

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి, కొత్తపల్లి శివారులోని వ్యవసాయ పట్టా భూములను రైతులను కోల్పోనున్నారు. వివిధ సర్వే నంబర్లలో రైతులు సుమారుగా కోల్పోయే వ్యవసాయ భూమి వివరాలు అధికారులు అంచనావేశారు. సుమారు 20 సర్వే నంబర్లలో 48 ఎకరాల భూమిని రైతులు కోల్పోనున్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. మండలంలో 1.92 కిలోమీటర్ల పొడవు హైవే రోడ్డు నిర్మించనున్నారు. ఎంజైమెంట్ సర్వే, సబ్ డివిజన్ సర్వే పూర్తి అయిన తరువాత రైతులు ఎంత మొత్తంలో భూమిని కోల్పోతున్నారో ఖచ్చితంగా చెప్పవచ్చని తహసీల్దార్ శేఖర్ తెలిపారు. ఆయా సర్వే నంబర్ల లోని రైతులు తమ భూమి రికార్డులు అధికారులకు చూపిచాలని పేర్కొన్నారు. సర్వే పూర్తి అయిన తరువాత ఎంజైమెంట్, సబ్‌డివిజన్ రికార్డులు ఏడీ, జిల్లా కలెక్టర్, ఆర్‌డీవోలకు పంపనున్నారు. అప్రూవల్ అయిన తరువాత అధికారులు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. అప్పుడు రైతులు తమ భూమి ఎంత పోతోంది అనే విషయం తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.

మార్కెట్ ధర చెల్లించాలి
అనవేని బుచ్చయ్య, రైతు



రోడ్డు నిర్మాణం కింద మా విలువైన భూములు పోతున్నాయి. భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నాం. ఇప్పుడు ఉన్న కాస్త భూమి పోతోంది. ప్రభుత్వం మా విలువైన భూములకు మార్కెట్ ధర చెల్లించాలి. భూములు పోతున్న రైతుల కుటుంబాలకు ఉద్యోగావకాశం కల్పించాలి.

రైతులు సహకరించాలి: తహసీల్దార్ శేఖర్



నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి అధికారులు చేపడుతున్న సర్వేకు రైతులు సహకరించాలి. సర్వే పూర్తి అయిన తరువాత ఏడీ, కలెక్టర్, ఆర్‌డీవోలకు రిపోర్టు పంపిస్తాం. అప్రూవల్ అయ్యాక ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేస్తారు. అప్పుడు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చు. రైతుల ముందే సర్వే అధికారులకు రైతులు భూ వివరాలు ఇచ్చి సహకరిస్తే తప్పులు దొర్లకుండా ఉంటుంది.

స్టడీ మెటీరియల్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, మార్చి 15: ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని బీసీ అభ్యర్థులకు టీచర్స్ (ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్) రిక్రూట్‌మెంట్ 2024 (పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన నోటిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న 10,000 మంది బీసీ (ఏబీడీ) అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ ఖర్చును అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బీసీ అభ్యర్థులు ఆన్‌లైన్‌లో www.tsbcstudy circle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. స్కూల్ అసిస్టెంట్‌కు సంబంధించి గ్రాడ్యుయేషన్, బీఎడ్, టెట్, ఎస్జీటీలకు సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 040-24071178, 040-27077929 సంప్రదించాలని సూచించారు.

రూ.7,800 పలికిన పత్తి ధర



జమ్మికుంట, మార్చి 15: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7,800 రూపాయలు పలికింది. శుక్రవారం మార్కెట్ యార్డుకు 43 మంది రైతులు 497 క్వింటాళ్ల విడి పత్తి, ఐదుగురు రైతులు తొమ్మిది క్వింటాళ్లు గొనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర రూ. 7,800, కనిష్ఠ ధర రూ. 6300 చెల్లించి కొనుగోళ్లు చేపట్టారు. శని, ఆదివారాలు సాధారణ సెలవు దినాలు కావడంతో తిరిగి సోమవారం మార్కెట్లో క్రయ విక్రయాలు ప్రారంభం కానున్నాయి.

విద్యుదాఘాతంతో రైతు మృతి


మృతి చెందిన రైతు మల్లయ్య

మానకొండూర్, మార్చి 15 : మండలంలోని దేవంపల్లికి చెందిన మంద మల్లయ్య (54) అనే రైతు శుక్రవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లయ్య పొలానికి నీరు పెట్టేందుకు వెళ్తుండగా పొలం వద్ద విద్యుత్ వైరు తెగి పడి ఉండడంతో గమనించని మల్లయ్య కాలుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు.

నాలుగు ఇళ్లలో చోరీ

గంభీరావుపేట, మార్చి 15: గంభీరావుపేట మండలంలో వరుస దొంగతనాలు ప్రజలను వణికిస్తున్నాయి. సముద్రలింగాపూర్‌లో మూడిళ్లలో చోరీ సంఘటన మరవక ముందే మల్లారెడ్డిపేటలో గురువారం రాత్రి నాలుగిళ్లలో చోరీ జరిగింది. తాళాలు వేసిన ఇళ్లను దొంగలు టార్గెట్ చేస్తున్నారు. జక్కుల మల్లేశం కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బంధువుల ఊరికి వెళ్లారు. దొంగలు మల్లేశం ఇంటి తాళాలు పగుల గొట్టి ఇంట్లోని 2 తులాల బంగారు నక్లెస్, 10 వేల నగదు ఎత్తుకెళ్లారు. అదే విధంగా పొన్నాల శ్రీదేవి ఇంట్లో తులం బంగారం, 20 తులాల వెండి, ఫర్జానా బేగం ఇంట్లో రూ.30 వేలు, జక్కుల బాలవ్వ ఇంట్లో అర తులం బంగారం, నగదు ఎత్తుకెళ్లారు.

పోలీసుల అదుపులో జగిత్యాల వైద్యుడు..?

జగిత్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): నిషేధిత నార్కోటిక్ డ్రగ్స్ దుర్వినియోగం కేసులో జగిత్యాల పాత బస్టాండ్ ప్రాంతానికి చెందిన ఓ ప్రముఖ ఈఎన్‌టీ వైద్యుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నార్కోటిక్ బ్యూరో, డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌తో పాటు పోలీసులు సంయుక్తంగా దాడులు చేపట్టి వైద్యుడిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిసింది. జగిత్యాలలో పాటు హైదారాబాద్‌లో ఉన్న గృహాల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. జగిత్యాలకు చెందిన వైద్యుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం చర్చానీయంశంగా మారింది.

యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, మార్చి 15: చదువురావటం లేదని మనస్తాపంతో చెప్యాల అశ్విత్‌కుమార్ (23) శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒకటో టాణా పోలీసులు వివరాల ప్రకారం.... హనుమాన్‌నగర్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ (సిరిసిల్ల జిల్లా) ఎల్లయ్యగౌడ్ భార్య, కూతురు, కొడుకు అశ్విత్‌కుమార్‌లతో హనుమాన్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. అశ్విత్ కుమార్ చదువులో వెనుకబడ్డాడు. ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ కాగా ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసి పాసయ్యాడు. పైచదువులు చదవలేకపోతున్నానని తరచుగా బాధపడేవాడు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అశ్విత్ కుమార్ తల్లి, సోదరి సామాను కొనుగోలుకు బ యటకు వెళ్లారు. తండ్రి ఎల్లయ్యగౌడ్ మరో గదిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. సామగ్రితో వచ్చిన తల్లి అశ్విత్‌కుమార్‌కు ఫోన్ చేయగా ఎంతకూ ఎత్తలేదు. భర్తకు ఫోన్ చేసి సామగ్రి తీసుకుని ఇంట్లోకి వెళ్లారు. అశ్విత్ గది తలుపులు మూసి ఉండటంతో బలవంతంగా తెరిచేసరికి అశ్విత్‌కుమార్ ఉరికి వేలాడుతూ కనిపించాడు. స్థానికుల సహాయంతో కిందకు దించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఎల్లయ్యగౌడ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పశువైద్యుల సంఘం డైరీ ఆవిష్కరించిన మంత్రి



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, మార్చి 15 : తెలంగాణ పశువైద్యుల సంఘం ఆధ్వర్యంలో 2024 సంవత్సర డైరీని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిని సంఘనాయకులు ఘనంగా సన్మానించారు. మాచర్ల గార్డెన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో డైరీని ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఆనాటి ప్రభుత్వ అనాలోచిత చర్యల మూలంగా క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం చేసే పశు వైద్యులు మనోవేదనకు గురై ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ విచారణను త్వరగా ముగించి పాడి, జీవాలపై ఆధారపడిన రైతులకు సేవలను విస్తరించి, తెలంగాణ రాష్ట్రాన్ని పాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలుపుతామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, శ్రీధర్, విజయభార్గవ్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, లింగారెడ్డి, తెలంగాణ పశు వైద్యశాస్త్ర చికిత్సకుల సంఘం అధ్యక్షుడు విష్ణు, కార్యదర్శి చంద్రశేఖర్, వివిధ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

విద్యతోనే ఆర్థిక, సామాజికాభివృద్ధి

మహిళా డిగ్రీ కళాశాలలో స్త్రీచైతన్య సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ కొర్వి వినయకళ

గణేష్‌నగర్, మార్చి 15: సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా సాంస్కృతికంగా నిలదొక్కుకునేందుకు స్త్రీలకు ఏకైకసాధనం విద్య ఒక్కటేనని గురుకుల కళాశాలల పూర్వ ప్రత్యేక అధికారి, ఆంగ్ల అధ్యాపకులు డా. కొర్వి వినయకళ ఉద్బోధించారు. కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన చైతన్య సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న వినయకళ 'చదువు, సాహిత్యం, స్త్రీచైతన్యం' అనే అంశంపై ప్రసంగించారు. లింగవివక్షను కుటుంబపేదరికాన్ని ఎదురించి విజేతగా నిలబడగల శక్తి విద్య ద్వారా మాత్రమే సాధ్యమని పలు ఉదాహరణలతో విశ్లేషించి చెప్పారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య తూము లూరి శ్రీలక్ష్మి మాట్లాడుతూ తాము విద్యార్థులుగా ఉన్నపుడు మహిళలకు ఇన్ని అవకాశాలు లేవని, ఇప్పటి ఆధునికతను విద్యార్థులు ఉపయోగించుకుని జీవితంలో ఉన్నత స్థానంలో నిలువాలని సూచించారు. కార్యక్రమ సమన్వయకర్త తెలుగుశాఖ అధ్యక్షులు డా. మట్టా సంపత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా పనిచేస్తున్న మహిళా అధ్యాపకులను, తమ మధ్యనే ఉన్న కొందరు విద్యార్థుల జీవనగాథలను వివరించారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలనిన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు నారోజు వెంకటరమణ, డా. మల్లోజల లక్ష్మణరావు, గాదెగాని పరిమళ, శ్రీరాముల తిరుపతి, షాలిని, జ్యోతి, అపర్ణ, తెలుగు విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల విద్య ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

గణేశ్‌నగర్, మార్చి 15: ఎస్సారార్ ప్రభుత్వ కళాశాలలో జరిగిన కళాశాల విద్య జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్, టీజీసీజీ టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా కె. సురేందర్‌రెడ్డి కళాశాల విద్యా ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ డైరీని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కళాశాల ప్రిన్సిపాల్ సంఘం అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో సమన్వయం సాధించడం ద్వారా కళాశాలల అభ్యున్నతికి తోడ్పడుతున్నారని అన్నారు. సమావేశంలో తెలంగాణ కళాశాల విద్య ప్రిన్సిపాల్ సంఘం ప్రధాన కార్యదర్శి డా జి. రాజారెడ్డి, డిగ్రీ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షుడు వి కామరాజు, నాన్ టీచింగ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ నాగరాజు, ప్రిన్సిపాళ్లు వై సత్యనారాయణ, కె లక్ష్మీనరసయ్య, డా సంతోష్, డా మల్లేశం, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంజన్నకు పంచామృత అభిషేకం

కొండగట్టులో రెండో రోజు ఘనంగా పవిత్రోత్సవాలు


పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు

మల్యాల, మార్చి 15: కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధానంలో రెండో రోజు శుక్రవారం పవిత్రోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు ఉత్సవ మూర్తులకు ఉప నిషత్తు పారాయణం, వేదపఠనం, మూల విరాట్టుకు పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, పంచసూక్త హవనం, మహనివేధన, మంత్ర పుష్పం, శాత్తు మొర తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయం కాలం శ్రీ లక్ష్మీ సహస్రనామ పారాయాణం, కుంకుమార్చన, ఒడి బియ్యం, హనుమాన్ చాలీసా పారాయణలు చేశారు. అనంతరం మూల మంత్ర హవనం, పవిత్రలకు శయ్యా, ఫల, పుష్పాదివాసం, బలిహరణం, నివేదన, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేదపండితులు ఘనంగా నిర్వహించారు. రాత్రి వేళల్లో భక్తులు సామూహిక భజనలు, రామనామ సంకీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ టౌన్, మార్చి 15: వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సాధరణ భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారి కోనేరులో పవిత్రస్నానాలు ఆచరించారు. అనంతరం కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి రాజన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



అధికారి కాత్యాయనికి స్వామి వారి ప్రసాదాన్ని అందజేస్తున్న తిరుపతిరావు

రాజన్నను దర్శించుకున్న ఐఏఎస్ అధికారి

వేములవాడ రాజరాజేశ్వరస్వామిని పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్, ఐఏఎస్ అధికారి కాత్యాయని శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం ఆలయ అర్చకులు నాగిరెడ్డి మండపంలో ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ సూపరింటెండెంట్ తిరుపతిరావు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.


రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు


పంట పొలాల మధ్య స్వామివారి ఆలయం

ఏడుకొండలవాడికి నిరాదరణ

● నిర్లక్ష్యానికి గురవుతున్న పురాతన వేంకటేశ్వర ఆలయం
● పట్టించుకొనేవారే కరువు

మల్యాల, మార్చి 15: ఆపద మొక్కులు తీర్చే ఆ దేవుడే నిరాదరణకు గురవుతున్నాడు. ఆ దేవ దేవుడు ఇక్కడ మాత్రం శిథిల ఆలయంలో మగ్గిపోతున్నాడు. రాతితో ఈ ఆలయాన్ని నిర్మించగా, అది ఇప్పుడు కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. మల్యాల మండలం లంబాడిపెల్లి-తక్కళ్లపల్లి గ్రామాల మధ్య గల వేంకటేశ్వర స్వామి ఆలయం. ఈ ఆలయం ప్రస్తుతం పూర్తిగా శిథిలమైంది. ఆలయం చుట్టూ పంట పొలాలు వెలియడంతో కనీసం ఆలయానికి వెళ్లేందుకు కూడా దారి లేకపోగా, పొలం గట్లే రహదారులు అవుతున్నాయి. సుమారు 300 ఏళ్ల క్రితం నిర్మించారని చెబుతున్న ఈ ఆలయం చుట్టూ నాడు పెద్ద గ్రామం ఉండగా, పాడి పంటలతో విరజిల్లేదని, క్రమేపి అక్కడి గ్రామం కనుమరుగవడంతో ఆలయం కూడా నిరాదరణకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. ఆలయ గర్భ గుడి కూలిపోతుండగా, ఆలయ రాతి స్తంభాలు చెదురుతున్నాయి. ఆలయం చుట్టూ పిచ్చి చెట్లు, మొక్కలు ఏపుగా పెరగడంతో ఆలయ ప్రాంతం నిర్మానుష్యంగా మారింది. శివలింగం, నంది విగ్రహాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.

ఈ ఆలయం పూర్తిగా నిరాదరణకు గురికావడంతో భక్తులతో పాటు ఈ ప్రాంత వాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే దేవుడిగా పేరొందిన ఈ ఆలయాన్ని దేవాదాయ శాఖ తమ ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. అంతేగాకుండా ఆలయానికి భూములు ఉన్నాయని, వాటిని వెలికితీయాలని ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.


శివ లింగం, నంది విగ్రహం చుట్టు పేరుకుపోయిన గడ్డి

భయాన్ని వీడితే ఉత్తమ ఫలితాలు



పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న ఎస్సై

ఇల్లంతకుంట, మార్చి 15: భయాన్ని విడిచిపెడితేనే మంచి ఫలితాలు సాధిస్తామని ఎస్సై లింగాల రాజుగౌడ్ అన్నారు. మండలంలోని పొత్తూర్‌లో వివేకానంద, ఇల్లంతకుంటలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు ప్రేమలత, శ్రీనివాస్‌రెడ్డి, పండరీనాథ్, మధూకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లకు సన్మానం



జ్ఞాపిక అందుకుంటున్న అరవింద, గీత

ముస్తాబాద్, మార్చి 15: ముస్తాబాద్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ వడ్లకొండ అరవింద, పోత్గల్ సూపర్ వైజర్ గీతను శుక్రవారం పలువురు అభినందించారు. మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీలో గురువారం మంత్రి సీతక్క, మహిళా, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, ప్రిన్స్‌పల్ సెక్రటరీ వాకటి కరుణ, వికలాంగ సంక్షేమ డైరెక్టర్ శైలజ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు.

సాయిబాబా ఆలయ కమిటీ కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట, మార్చి 15: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లోని సాయిబాబా ఆలయ కమిటీ కార్యవర్గాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా జాగీరు పర్శరాములు, ఉపాధ్యక్షులుగా కోల నర్సయ్య, మామిండ్ల తిరుపతిబాబు, సల్వాజి శ్రీనివాస్‌రావులు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా పొన్నాల మల్లారెడ్డి, వడ్నాల దేవయ్య, మేడిశెట్టి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. సలహాదారులు, కార్యవర్గ సభ్యులుగా సొల్లేటి కుమార్, పొన్నాల తిరుపతిరెడ్డి, గుర్రాల రాజు, పొన్నాల బాల్‌రెడ్డి, పోకల సంతోష్, మల్లారపు రాజేశ్, సుధాకర్ వ్యవహరించనున్నారు.

ప్రవీణ్‌కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

సిరిసిల్ల రూరల్, మార్చి 15: ధర్మసమాజ్ పార్టీ అధినేత విశారదన్ మాహరాజ్‌పై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యాలను ఖండిస్తున్నామని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్వార్థ ప్రయోజనాల కోసం బీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకొని బహుజన వర్గాలను వంచించారని ఆరోపంచారు. సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు పరమేశ్వరి, అంజి, బాబు, సురేష్, వెంటేష్, ప్రణయ్‌లు పాల్గొన్నారు.

ముస్లింలకు కాంగ్రెస్ అండ

సిరిసిల్ల రూరల్, మార్చి 15: ముస్లింలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఆ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని మదీనా మజీద్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, ఎంపీటీసీ బైరినేని రాము, గుగ్గిళ్ల భరత్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తెమట్టెల పంపిణీ

ముస్తాబాద్ , మార్చి 15 : ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఓ పేద కుటుంబానికి ఎంపీపీ జనగామ శరత్‌రావు పుస్తెమట్టెలను వితరణ చేశారు. మండల కేంద్రానికి చెందిన నల్ల మల్లవ్వ-అశోక్ కూతురు పూజిత వివాహం సందర్భంగా ఎంపీపీ శరత్‌రావు పుస్తెమట్టెలను అందించారు. పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహరెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బద్దిపడిగె నందు, దుబ్బాక రాజు, సుంచు గణేశ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

కోనరావుపేట, మార్చి 15 : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాసం జనార్దన్ శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, గ్రామ అధ్యక్షుడు నీరటి సంజీవ్ ఉన్నారు.

ఫీడర్ ఏర్పాటు

గంభీరావుపేట, మార్చి 15:గంభీరావుపేట మండలం మల్లుపల్లె సమీపంలో వోల్టేజీ సమస్య నివారణకు ఇంప్రూమెంటు ఫీడర్‌ను శుక్రవారం ఏర్పాటు చేశారు. లింగాపూర్, మల్లుపల్లె, గోరంటాల, ముక్తానాయక్‌తండా పరిధిలో శాశ్వతంగా లోవోల్టేజీ సమస్యను నివారించేందుకు ఫీడర్‌ను ఏర్పాటు చేశారు. సెస్ డైరెక్టర్ నారాయణరావు తదితరులు ఉన్నారు.

గోరంటాల పాఠశాల వార్షికోత్సవం

గంభీరావుపేట, మార్చి 15: గంభీరావుపేట మండలం గోరంటాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, మాజీ సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ అంజిరెడ్డి, పాఠశాలల హెచ్‌ఎంలు మధుసుధన్, బాలరాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

పశువులకు సీజనల్ టీకాలు వేయించాలి

వీర్నపల్లి, మార్చి 15:పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తుగా టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి రేణుక అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో గాలికుంటు టీకాలు వేసే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. పశువుల్లో సీజనల్‌గా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. డెయిరీ చైర్మన్ లింబాద్రి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోనరావుపేట, మార్చి 15 : కోనరావుపేట మండలం బావుసాయిపేట లో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన పంబాల భూమయ్య కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బైరగోని రాజేశం, మోహినుద్దీన్, గంగాధర్, షేక్ రహీం, సయ్యద్, సాదుల్, షేక్ యూసఫ్, తిక్కల తేజ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడికి పరామర్శ

వీర్నపల్లి (ఎల్లారెడ్డిపేట), మార్చి 15: ఇటీవల మండలంలోని కంచర్ల గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు కమటం ప్రశాంత్ తండ్రి రాజేశ్వర్ గుండెపోటుతో మృతి చెందగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య శుక్రవారం పరామర్శించారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, సెస్ డైరెక్టర్ మల్లేశం, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు దేవరాజు, గ్రామ అధ్యక్షుడు ఎల్లయ్య ఉన్నారు.

రోడ్లపై పశువులు.. వాహనదారుల తిప్పలు



అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై పశువులు

- తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు

సిరిసిల్ల టౌన్, మార్చి 15: జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులపై, కూరగాయాల మార్కెట్‌లో పెంపుడు జంతువులు చేరడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాగా ఏర్పడక ముందు రోడ్లపై తిరిగే పశువులను మున్సిపల్ సిబ్బంది గుర్తించి వాటి యజమానులకు జరిమానా విధించేవారు. జిల్లాగా ఏర్పడిన నాటి నుంచి ప్రధాన రహదారుల్లో మందల కొద్ది పశువులు రావడంతో ప్రధానంగా ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. అదే విధంగా సిరిసిల్ల పట్టణం గాంధీనగర్‌లోని కూరగాయాల మార్కెట్‌లోకి పశువులు రాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో లక్షలు వెచ్చించి గ్రిల్స్ ఏర్పాటు చేశారు. గ్రిల్స్ నిర్మాణం లోపాలతో పశువులు మార్కెట్‌లోకి తరుచూ వస్తుండడంతో రైతులు, కూరగాయాల వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. కూరగాయాల కోసం వచ్చే ప్రజలపై దాడి చేస్తుండడంతో గాయాల పాలవుతున్నారు. తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు, చెట్లను కూడా తినేస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు రోడ్లపైకి పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాల బారిన పడుతున్నాం

- చొప్పదండి శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణం



పట్టణ ప్రధాన రోడ్లపై పశువులు తిరుగుతుండడంతో ప్రమాదాలకు గురవుతున్నాం. ద్విచక్రవాహనాలపై పశువుల మధ్యలో నుంచి పోవడం ప్రమాదకరంగా మారుతోంది. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా, పాతబస్టాండ్, కూరగాయాల మార్కెట్ వద్ద పశువులు ఎక్కువగా ఉంటున్నాయి.

చర్యలు తీసుకోవాలి

- గుడిశెట్టి బాలరాజు, కాంగ్రెస్ సిరిసిల్ల చేనేత సెల్ అధ్యక్షుడు



పశువులను పట్టణంలోకి వదులుతున్న యజమానులపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి. సిరిసిల్ల పట్టణంలోని కూరగాయాల మార్కెట్లోకి తరుచూ పశువులు వస్తుంటే ప్రమాదాలు జరుగుతున్నాయి. కూరగాయాల మార్కెట్లోకి పశువులు వస్తున్నా తైబజార్ కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు.

ఉన్నతస్థానాలకు చేరుకోవాలి



నియామక పత్రం అందజేస్తున్న అదనపు కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 15: కారుణ్య నియామకాలు పొందిన ఉద్యోగులు విధుల్లో ప్రతిభను చూపించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ కోరారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం విధి నిర్వహణలో చనిపోయిన ఇద్దరు వీఆర్వోల కుటుంబ సభ్యులైన ఆర్.సరస్వతి, టి.శివకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ క్యార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

వేములవాడ టౌన్, మార్చి 15 : రంజాన్ పర్వదిన మాసాన్ని పురస్కరించుకుని బీజేపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ముస్లిం మహిళలకు శుక్రవారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం నిరుపేదలకు ప్రతి సంవత్సరం తన వంతుకు చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రంజాన్ పండగ సందర్భంగా ముస్లింలు సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఇల్లంతకుంట, మార్చి 15: ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు శుక్రవారం బస్టాండ్ ప్రాంతంలో క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయం అన్నారు. మండల అధ్యక్షుడు గొడుగు నర్సయ్య, నాయకులు కంకటి ప్రభాకర్, రాజశేఖర్, కూనబోయిన బాలరాజు, కనుకయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రెడ్డి, మున్నూరు కాపు సంఘాల కార్పొరేషన్ల ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు రాజన్నపేటలో ఆయా సంఘాల ఆధ్వర్యంలో సభ్యులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. సంఘాల అభ్యున్నతికి కార్పొరేషన్లు ఏర్పాటు అభినందనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. నాయకులు కిషన్, రమేశ్, బాల్‌రెడ్డి, మహేందర్, నారాయణ, భాస్కర్, అనిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్షీరాం జయంతి



కాన్షీరాం చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 15: బహుజన సమాజ్ పార్టీ నిర్మాత, భారత రాజకీయవేత్త, సామాజిక కార్యకర్త కాన్షీరాం జయంతిని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బహుజనుల కోసం చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాధికారం దిశగా బహుజనులు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాను, సందీప్, రాజ్‌కుమార్, లక్ష్మీరాజం, శ్రీనివాస్, చిరంజీవి, కిషన్, ఈశ్వర్, సాయిచంద్, బాబు, నవీన్, గణేశ్, దేంచంద్రం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట : కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో జై భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో శుక్రవారం కాన్సీరాం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి విజయ్, దొబ్బల స్టీఫెన్, జీవన్, ప్రశాంత్, కృపాకర్, మహేష్ పాల్గొన్నారు.

కవిత అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్, మార్చి 15: కవిత అరెస్టు నిరసిస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత అరెస్టుపై మండిపడ్డారు. వారెంటు లేకుండా అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయాల్లో ప్రత్యర్థులను బెదిరించడానికి మోదీ దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని, ఎన్నికల్లో అణచివేయడానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ సమాజం ఇలాంటి చర్యలను సహించబోదన్నారు. పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి. మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్, సర్వర్ పాషా. నాయకులు సంతోష్ రావు శీలం జనాభాయి, సతీష్, నవాజ్, బండి ఎల్లం, ముక్క మల్లయ్య, అన్నమేని రాజు, శీలం స్వామి నల్ల నరసయ్య పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లతో కులాలకు గుర్తింపు

సిరిసిల్ల రూరల్, మార్చి 15: కులాల గుర్తింపు కోసం సీఎం రేవంత్‌రెడ్డి 16 కార్పొరేషన్‌లను ప్రకటించారని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధినేతలు సోనియగాంధీ, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను నేరవేరుస్తున్నట్లు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఆరుగ్యారెంటీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, ఆకునూరి బాలరాజు, కత్తెర దేవదాస్, గడ్డం నర్సయ్య గోనే ఎల్లప్ప, వైద్య శివప్రసాద్, మహిళా కమిటీ అధ్యక్షురాలు కామని వనిత, మాజీ కౌన్సిలర్‌లు వెల్మల స్వరూప, ఆడెపు చంద్రకళ, రాగుల జగన్, భీమవరం శ్రీనివాస్, కళ్యాణ్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్‌ల ఎన్నికల షెడ్యూల్ విడుదల

సిరిసిల్ల క్రైం , మార్చి 15 : సిరిసిల్ల జిల్లా కోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలకు శుక్రవారం ఎన్నికల అధికారి కోడం సత్యనారాయణ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల అధికారిగా కోడం సత్యనారాయణను నియమిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడి లక్ష్మణ్ తెలిపారు. ఎన్నికల అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు ఈ నెల 18 నుంచి 21 వరకు నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, విత్‌డ్రా, అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ 22వ తేదీన, పోలింగ్, కౌంటింగ్ 28న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు న్యాయవాదులు ఆయా పదవులకు సంబంధించిన దరఖాస్తు రుసుము వివరాలను బార్ అసోసియేషన్ నోటీసు బోర్డులో అంటించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తు రుసుము చెల్లించి ఎన్నికల్లో పోటీ చేయు న్యాయవాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

వేములవాడలో..

వేములవాడ టౌన్: వేములవాడ బార్ అసోసియేషన్‌లో ఎన్నిల సందడి మొదలైంది. ఈ నెల 28న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారిగా విద్యాసాగర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నామినేషన్‌లు, 21వ తేదీన నామినేషన్‌ల పరిశీలన, 22న సాయంత్రం 4 గంటల వరకు ఉపసంహరణ. అనంతరం 5 గంటలకు బరిలో నిలిచే అభ్య ర్థుల జాబితాను ప్రకటిస్తామన్నారు. 28న ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పోలింగ్ తద నంతరం ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.

ధర్మపురి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

ధర్మపురి, మార్చి 15: ధర్మపురి క్షేత్రంలో మార్చి 20 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించే లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని శుక్రవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ శుక్రవారం ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని సీఎంను వేదపండితులు, అర్చకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ నేతృత్వంలో ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చారి సన్మానించారు. వేదపండితులు ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, సూపరింటెండెంట్ కిరణ్, ముఖ్యఅర్చకులు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ప్రజల్లో ఆదరణ



భూమి పూజ చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

కోనరావుపేట, మార్చి 15: బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని, ఎంపీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. మండలంలోని మరిమడ్ల, ధర్మారం, కొలనూరు గ్రామాల్లో ఎంపీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించారు. మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రానుందన్నారు. మూడోసారి మోదీని ప్రధానిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్, కొలనూరు సింగిల్ విండో చైర్మన్ రామ్ మోహన్ రావు, బీజేపీ నాయకులు గోపాడి సురేందర్‌రావు, గొట్టే రామచంద్రం, బాలాజీ, పల్లం అన్నపూర్ణ, ప్రవీణ్, కిష్ట స్వామి, కాశవేని మహేష్ జిన్నా అనిల్, వెలిశాల రవి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయానికి నిరంతర విద్యుత్ సౌకర్యం కోసం నిధులు మంజూర య్యాయి. శుక్రవారం ఇల్లంతకుంటకు వచ్చిన ఎంపీ బండి సంజయ్‌కుమార్ రూ.3.8లక్షల ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఆలయానికి చేరుకున్న గౌడ సంఘం నాయకులు పనులు ప్రారంభించారు. పెద్దమ్మతల్లి ఆలయం నుంచి నిరంతరం విద్యుత్ సరఫరాకు నిధులు మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. గౌడసంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, సంఘ నాయకులు అంతటి శ్రీనివాస్, బండారి సత్తయ్య అంతటి రాజయ్య, భూపతి, రమేష్, లింగయ్య, రాములు, చందు, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి : కేంద్రంలో మరొకసారి మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో వివిధ కుల సంఘాలకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ ఆయా సంఘాల అధ్యక్షులకు, సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడికొప్పుల జీవన్, ఎరువ మహేష్, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ అందజేస్తున్న బీజేపీ నాయకులు

కక్ష సాధింపు అనడం సరికాదు

చందుర్తి, మార్చి 15: కాంగ్రెస్ నాయకులపై అసభ్య పదజాలంతో పోస్టు పెట్టిన బీఆర్ఎస్ ఎంపీటీసీపై కేసు నమోదైతే బీఆర్ఎస్ నాయకులు కక్ష సాధింపు చర్యనడం సరికాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు చెందిన లింగంపేట ఎంపీటీసీ పెగర్ల రమేష్‌రావు అనే వ్యక్తి కాంగ్రెస్ నాయకులపై సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్ట్ చేసినందున పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, బొజ్జ మల్లేశం, నాగం శ్రీనివాస్, లింగంపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడిని ఉరి తీయాలి

జగిత్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా ఉరి తీయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని భీమారం మండలం వెంకటరావు పేట గ్రామానికి చెందిన బేడ, బుడుగ, దళిత, అంబేద్కర్ సంఘాల నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చైరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట్‌రావు పేటలోని బేడ, బుడగ కులానికి చెందిన 17ఏళ్ల బాలికపై ఈ నెల 10న వేములవాడలోని ఓ లాడ్జిలో ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడన్నారు. బాధితురాలు ప్రాణప్రాయస్థితిలో చికిత్స పొందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి నిందితుడిని ఉరితీసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బతుకమ్మ చీరలతో నేతన్నలకు ఉపాధి



ఆసాముల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

సిరిసిల్ల రూరల్, మార్చి 15: నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే కేటీఆర్ బతుకమ్మ చీరల తయారీతోపాటు ప్రభుత్వ ఆర్డర్లు అందించారని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడూరి ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. పట్టణంలోని బీవైనగర్ భద్రావతి సంఘం ఆధ్వర్యంలో ఆసాముల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 12 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం దీక్ష శిబిరాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఆసాముల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్లలో నేతన్నల ఆకాలిచావులు, ఆత్మహత్యలను చూసి చలించిన కేసీఆర్, ఎమ్మెల్యే కేటీఆర్ యజమానులు, ఆసాములు, మరమగ్గాల కార్మికులతోపాటు అనుబంధ రంగాల కార్మికులందరికీ ఉపాధి కల్పించారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డర్‌లను ఇవ్వకుండా వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టిందన్నారు. వెంటనే ప్రభుత్వం బతుకమ్మ చీరలతోపాటు ప్రభుత్వం ఆర్డర్‌లను అందించాలని డిమాండ్ చేశారు. నేతన్నలకు ప్రభుత్వ ఆర్డర్‌లు ఇచ్చే వరకు ఆసాములు, కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో ఆసాముల సమన్వయ కమిటీ అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్, చేరాల అశోక్, మండల రాజు, బీఆర్ఎస్ నాయకులు రామ్మోహన్, వెంగళ శ్రీనివాస్, ఎండి సత్తార్, మ్యానరవి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బహుజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



భూమిపూజ చేస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

గంభీరావుపేట, మార్చి 15 : బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో దోసలగూడెం కాలనీలో శుక్రవారం రూ.5 లక్షల అంచనాలతో అంబేద్కర్ భవవన నిర్మాణానికి కేకే మహేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 10 ఏళ్ల పాలించిన ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితమయ్యాయన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పారని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయలకే గత ప్రభుత్వాలు పరిమితమయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ బహుజనులకు వ్యతిరేకమైన పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పేదవాడి ఇంట్లో కరంటు వెలుగులు వెలగాలని గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ, విద్యా భరోస మహిళల సాదికారత పెంచాలనే ఉద్దేశ్యంతో జీరో వడ్డీ రుణాలను ఇస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాదనలో అనేక మంది బలిదానం చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే దాదాపు 40 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. మెగా డీఎస్సీ, గ్రూపు 1 పోస్టులను ప్రకటించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజు, జిల్లా కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు రాజ నర్సింహరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నుషరత్, మల్యాల రాజవీర్, రాజ్‌కుమార్, దోసల చంద్రం, ప్రభాకర్, కిషన్ గౌడ్, ఎర్ర నర్సయ్య, జెల్ల భూదయ్య తిరుపతిగౌడ్, భాస్కర్, మల్లయ్య ఉన్నారు.